క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొరిటిపాడు(గుంటూరు): విద్యుత్ పనుల నిమిత్తం గురువారం సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ పీహెచ్ హుస్సేన్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీ-13 సెక్షన్(ఆర్టీసీ కాలనీ)లో 33/11 కేవీ ఏఎస్ కృష్ణ ఎస్ఎస్ నుంచి వచ్చే 11 కేవీ వాసవి ఫీడర్స్ మీద లైన్ ఏర్పాటు పనులు చేస్తున్నట్లు చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విజయవాడ రోడ్ తూర్పు వైపు, కబర్ది నగర్, ఆర్చ్ రోడ్ ప్రాంతాల్లో సరఫరా ఉండదని పేర్కొన్నారు.

యూబీఐ ఆధ్వర్యంలో విదేశీ విద్యా రుణాల పంపిణీ



కొరిటిపాడు(గుంటూరు): ఖాతాదారుల ఉన్నతికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(యూబీఐ) కృషి చేస్తోందని ఆ బ్యాంక్ రీజినల్ హెడ్ సయ్యద్ జవహర్ పేర్కొన్నారు. జీటీ రోడ్‌లోని యూబీఐ రీజినల్ కార్యాలయంలో బుధవారం విదేశీ విద్యా రుణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, రుణ మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో యూబీఐ డిప్యూటీ రీజినల్ హెడ్స్ అశ్వర్ధ నాయక్, వి.రాజేష్, రిటైల్ లోన్ పాయింట్ హెడ్ రామాంజనేయ కుమార్ పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాల్లో ప్రతిభ చూపిన కేఎస్సార్టీ విద్యార్థులు



గుంటూరు ఎడ్యుకేషన్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చూపిన కేఎస్సార్టీ నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాల విద్యార్థులను స్థానిక వైఎస్సార్ సీపీ కార్పొరేటర్ కాంద్రుకుంట గురవయ్య అభినందించారు. బుధవారం కేవీపీ కాలనీలోని పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని 560 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచిన ఎం.ప్రభు చరణ్‌ను అభినందించిన గురవయ్య రూ.10వేలు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.థామస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ



గుంటూరు ఎడ్యుకేషన్: టెన్త్ ఫలితాల్లో ఆక్స్‌ఫర్డ్ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఎస్.ఫ్రాన్సిస్‌రెడ్డి తెలిపారు. బుధవారం గుంటూరు బృందావన్‌గార్డెన్స్‌లోని మెయిన్ క్యాంపస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అత్యధికంగా 597 మార్కులు సాధించారని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ ఫ్రాన్సిస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఆరోన్‌రెడ్డి, డైరెక్టర్లు విజయభాస్కర్‌రెడ్డి, జోసెఫ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అమీనాబూగం, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి అభినందించారు.

టెన్త్‌లో మెరిసిన పేద విద్యార్థులు

- టెన్త్‌లో 79.45 శాతం ఉత్తీర్ణత నమోదు
- 1,329 మంది విద్యార్థుల్లో 1,056 మంది ఉత్తీర్ణత
- 584, 582 మార్కులతో టాపర్లుగా నిలిచిన విద్యార్థులు



582 మార్కులు సాధించిన చాంద్‌బాషాకు స్వీట్ తినిపిస్తున్న హెచ్ఎం సుధారాణి



జలగం రామారావు హైస్కూల్లో విద్యార్థులతో ఉపాధ్యాయులు



గుజ్జనగుండ్ల హైస్కూల్లో 581 మార్కులు సాధించిన శ్రీలక్ష్మిని అభినందిస్తున్న దృశ్యం

గుంటూరు ఎడ్యుకేషన్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నగరపాలకసంస్థ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలతో పోటీ పడి అత్యుత్తమ ఫలితాలు సాధించారు. నగర పరిధిలోని 14 ఉన్నత పాఠశాలల నుంచి గత మార్చిలో నిర్వహించిన పరీక్షలకు హాజరైన 1,329 మంది విద్యార్థుల్లో 1,056 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 79.45 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఆయా పాఠశాలల్లో చదివిన నిరుపేద విద్యార్థులు 560కు పైబడి మార్కులు సాధించారు. కొత్తపేటలోని జలగం రామారావు నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాలకు చెందిన చాంద్‌బాషా అత్యధికంగా 582 మార్కులు సాధించాడు. గుజ్జనగుండ్లలోని నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాలకు చెందిన మరో విద్యార్థిని డి.శ్రీలక్ష్మి 581 మార్కులు సాధించింది. ఈ విధంగా పెద్ద సంఖ్యలో 550కు పైబడి మార్కులు సాధించిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

పాఠశాలల వారీగా పరిశీలిస్తే...

వేణుగోపాల్‌నగర్‌లోని ఎస్‌కేబీపీఎం హైస్కూల్ 89 శాతం ఉత్తీర్ణతో ప్రథమ స్థానంలో నిలిచింది. అదే విధంగా ఎస్పీఎంపీ హైస్కూల్ 83 శాతం, శ్రీగొలుసు నాంచారమ్మ-కొండలరావు హైస్కూల్ 83 శాతం, భారత్‌పేట హైస్కూల్ 83 శాతం, జలగం రామారావు హైస్కూల్ 82 శాతం, కాసు శాయమ్మ హైస్కూల్ 80 శాతం, ఎస్‌కేబీఎం హైస్కూల్ 79 శాతం, పినపాటి ప్రభుదాస్ హైస్కూల్ 79 శాతం, ఎస్పీఎస్ఆర్ హైస్కూల్ 77 శాతం, పట్టాభిపురం హైస్కూల్ 74 శాతం, స్వర్ణాంధ్రనగర్ హైస్కూల్ 73 శాతం, ఎస్ఆర్ఆర్ హైస్కూల్-గుజ్జనగుండ్ల, కేఎస్సాఆర్టీ హైస్కూల్ 69 శాతం, కేఎస్సార్ మున్సిపల్ హైస్కూల్ 68 శాతం ఉత్తీర్ణత సాధించారు.

ఎస్‌కేబీపీఎంసీ హైస్కూల్ విద్యార్థులకు డీఈఓ అభినందన

టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వేణుగోపాల్‌నగర్లోని ఎస్‌కేబీపీఎంసీ హైస్కూల్ విద్యార్థులను డీఈఓ సీవీ రేణుక అభినందించారు. 89 శాతం ఉత్తీర్ణతతో నగరంలోని ప్రథమ స్థానంలో నిలవడంపై విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను అభినందించారు. పదేళ్లుగా ప్రథమస్థానంలో ఉండటం గర్వకారణమన్నారు. పరీక్షలు రాసిన 139 మంది విద్యార్థుల్లో 124 మంది ఉత్తీర్ణులు కావడంతో పాటు సాహు చిన్మయి 577, భావజ్ఞ 576, బి.గోపి 567 మార్కులు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీవైఈఓ జి.ఏసురత్నం, పాఠశాల హెచ్ఎం జీవీ పద్మావతి, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు, ఉపాధ్యాయులు జె.విజయానంద్ పాల్గొన్నారు.

- కొత్తపేటలోని జలగం రామారావు హైస్కూల్లో 582 మార్కులు సాధించిన విద్యార్థి చాంద్‌బాషాను పాఠశాల హెచ్ఎం కట్టా సుధారాణి అభినందించారు. పాఠశాలలో 81.75 శాతం ఉత్తీర్ణతతో పాటు శ్రీహరి 568, జయప్రసూన 561 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు.
- గుజ్జనగుండ్ల హైస్కూల్లో 581 మార్కులు సాధించిన విద్యార్థిని డి.శ్రీలక్ష్మిని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని కష్టపడి చదివి, ఈస్థాయిలో మార్కులు సాధించడంపై ఉపాధ్యాయుడు సోమరౌతు రామకృష్ణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

కమిషనర్ పులి శ్రీనివాసులు



నెహ్రూనగర్: నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులు జరిగే సమయంలో దశల వారీగా క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది, ఎమినిటీ సెక్రటరీలు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. పాత గుంటూరు, మారుతీ నగర్, బాలాజీ నగర్ ప్రాంతాల్లో బుధవారం పర్యటించారు. కమిషనర్ మాట్లాడుతూ నిర్మాణాలలో నాణ్యతా లోపం గుర్తిస్తే తక్షణం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే వార్డు సచివాలయాల వారీగా అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, సదరు పనులను ప్రాధాన్య క్రమంలో చేపడతామని వివరించారు. ఆయా ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు పక్కాగా నిర్వహించాలని, డోర్ టూ డోర్ చెత్త సేకరణ నూరు శాతం జరగాలని ప్రజారోగ్యాధికారులను ఆదేశించారు. పర్యటనలో ఏఈ పి.వెంకటేశ్వరరావు, ఎస్ఎస్ ఆయూబ్ ఖాన్ పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ తనిఖీ

నగర పరిధిలోని అన్న క్యాంటీన్లను నోడల్ అధికారులు ప్రతి రోజు పరిశీలించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం నల్లచెరువు అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. క్యాంటీన్‌కు వచ్చే ప్రజల సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ పెంచుకోవాలని, ఏ ఒక్కరికి ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదని అక్షయ పాత్ర సిబ్బందికి సూచించారు.

టెన్త్ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న ఏజీఎం అంజయ్య

గుంటూరు ఎడ్యుకేషన్: టెన్త్ ఫలితాల్లో శ్రీచైతన్య పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని సంస్థ ఏజీఎం డాక్టర్ నూతలపాటి అంజయ్య తెలిపారు. నవభారత్‌నగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పరీక్షలు రాసి 3,105 మంది విద్యార్థుల్లో 96 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. వారిలో ముగ్గురు విద్యార్థులు 597 మార్కులు సాధించగా, 595 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు 13 మంది ఉన్నారని వివరించారు. 590కు పైగా సాధించిన వారు 88 మంది ఉన్నట్లు చెప్పారు. పొన్నూరుకు చెందిన పెడపాటి వెంకట నాగసాయి కృతిక, ఆలపాటి జ్యోతిర్మయి, సత్తెనపల్లికి చెందిన దమ్మాటి లక్ష్మీసాత్విక 597 మార్కులు సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఐ జి.అప్పాజీ, హెచ్ సురేంద్ర, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాల్లో శ్రీపూజిత విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో ప్రిన్సిపాల్ పద్మావతి

గుంటూరు ఎడ్యుకేషన్: టెన్త్ ఫలితాల్లో పట్టాభిపురంలోని శ్రీపూజిత హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కంచర్ల పద్మావతి పేర్కొన్నారు. విద్యార్థి కె.సంతోష్ 591, టి.నమితా సాయిశ్రీ 586, కె.నాగ షణ్ముఖ్ 581 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఆరుగురు విద్యార్థులు 550కు పైగా సాధించగా, 14 మంది విద్యార్థులు 500కు పాగా మార్కులు సాధించారని వివరించారు. నూరుశాతం ఉత్తీర్ణతతో ప్రతి సబ్జెక్టులోనూ అధిక మార్కులు సాధించామన్నారు. నాలుగుసార్లు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన ఘనకీర్తిని కొనసాగిస్తూ 591 మార్కులతో ట్రాక్ రికార్డ్ నిలబెట్టుకున్నామని తెలిపారు.

కెనడీ స్కూల్ విద్యార్థుల సత్తా



జైనాన్సీ సోలంకి



ఎస్.మౌనిక లక్ష్మీ ప్రసన్న

గుంటూరు ఎడ్యుకేషన్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అరండల్‌పేట 3/5లోని కెనడీ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపినట్లు పాఠశాల డైరెక్టర్లు కె.శ్రీకాంత్‌బాబు, డాక్టర్ కె.శ్రీవిద్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జైనాన్సీ సోలంకి, ఎస్.మౌనిక లక్ష్మీ ప్రసన్న 592 మార్కులు సాధించారని తెలిపారు. 500మార్కులకు పైగా 86 మంది, 550కు పైగా 44 మంది, 570కు పైగా 22 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎస్.ఐజాక్‌కుమార్, పాఠశాల వ్యవస్థాపకురాలు కె.బేబీ సావిత్రి అభినందించారు.

బాసర స్కూల్ విద్యార్థులు..



విద్యార్థిని అభినందిస్తున్న మురళీమోహన్‌రావు, రాధా

గుంటూరు ఎడ్యుకేషన్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో బాసర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల చైర్మన్ సాదినేని మురళీమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. షేక్ సాదిక 577, జి.త్రివేణి 573, బి.శృతి 572, బి.అనుష్క 570 మార్కులు సాధించినట్లు వివరించారు. పరీక్షలకు హాజరైన విద్యార్థుల్లో 50 శాతం మంది 500కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సాదినేని రాధా, కె.రాంబాబు, ప్రిన్సిపాల్స్ ఆర్.అఫ్రీమ్, బి.శ్రీలక్ష్మి, సీహెచ్ అప్పిరెడ్డి అభినందించారు.

ఉగ్రవాదుల దాడిని ఖండించాలి

లక్ష్మీపురం: భారతదేశంలో ఉన్న మతసామరస్యాన్ని చూసి ఓర్వలేకనే ఉగ్రవాదులు దాడికి పాల్పడుతున్నారని ఏఐవైఎఫ్ జిల్లా సమితి నేతలు పేర్కొన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఉగ్రవాదుల దిష్టిబొమ్మలు తగులబెట్టి నిరసన తెలిపారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాసర్‌జీ, జిల్లా కార్యదర్శి వలీ మాట్లాడారు.

ఇండియన్ స్ప్రింగ్స్ విద్యార్థులు..



విద్యార్థులను అభినందిస్తున్న తిలక్‌బాబు

గుంటూరు ఎడ్యుకేషన్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఎన్నారై ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపినట్లు ఎన్నారై విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్‌బాబు తెలిపారు. అప్పికట్ల హరిశ్రీ చరణ్ 594 మార్కులు, లంకా మేఘన 592, నాగలింగం హోటా షణ్ముఖ సాయి రఘురామ్ 591 మార్కులు సాధించినట్లు తెలిపారు. 500కు పైగా మార్కులు సాధించిన వారు 89 మంది ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల సీఈవో ఎం.ఎస్.బోస్, ప్రిన్సిపాల్ వి.నవీన్ చౌదరి, కె.బాలకృష్ణ, ఏజీఎం భానుప్రసాద్ పాల్గొన్నారు.

సత్తా చాటిన జీకేఆర్ స్కూల్ విద్యార్థులు



విద్యార్థులతో జనార్ధన్‌రెడ్డి, సుశీల

గుంటూరు ఎడ్యుకేషన్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జీకేఆర్ విద్యాసంస్థలు పట్టాభిపురం, ఏటీ అగ్రహారం క్యాంపస్‌లకు చెందిన విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల డైరెక్టర్ జి.కొండారెడ్డి, జనార్ధన్‌రెడ్డి తెలిపారు. బి.గణేష్ 589 మార్కులతో పాటు జి.రూప 588, ఐ.ఉజ్వల 585, ఎం.ఆలేఖ్య రమ్య 583, ఎస్.శ్రీపావని 581 వంటి అత్యుత్తమ మార్కులు సాధించారని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ శైలజ, సుశీల పాల్గొన్నారు.

మాంటిస్సోరి స్కూల్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో కేవీ సెబాస్టియన్, మంజు

గుంటూరు ఎడ్యుకేషన్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మాంటిస్సోరి ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపినట్లు పాఠశాల అధినేత కేవీ సెబాస్టియన్, కరస్పాండెంట్ మంజు తెలిపారు. లక్ష్మీపురంలోని పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఎం.గౌసియా 595, ఐ.శ్రీ కారుణ్య 595, ఎస్.షణ్మిత 592, వి.అక్షయ షణ్ముఖ 591, కె.దీప్యామృత 590, పి.శ్రీనీజ 590 మార్కులు సాధించారని పేర్కొన్నారు.

మలబార్ గోల్డ్‌లో అక్షయ తృతీయ ఆఫర్లు



నగరంపాలెం: స్థానిక లక్ష్మీపురం మలబార్ గోల్డ్, డైమండ్స్ షోరూంలో అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా బుధవారం ఆఫర్లు ప్రకటించారు. బంగారు ఆభరణాల తరుగు చార్జీలపై 25 శాతం వరకు తగ్గింపు, ప్రీసియస్ స్టోన్స్, అన్ కట్ డైమండ్స్ ఆభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 25 శాతం తగ్గింపు, వజ్రాల విలువపై 25 శాతం తగ్గింపు అందిస్తున్నట్లు స్టోర్ హెడ్ నదీర్, మార్కెటింగ్ మేనేజర్ గోపీకిరణ్ తెలిపారు. విలువైన వృత్తి నైపుణ్యం మేళవించిన ఆభరణాలలో వినియోగదారులు పెట్టుబడి పెట్టేందుకు ఈ పండుగ ఆఫర్లు అసాధారణమైన అవకాశాలను కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.